

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 21480 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.250 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.796 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# ఆనందంగా కలెక్టర్‌కు వీడ్కోలు

- ఏపీఆర్ఎస్ఏ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో వెడ్కోలు
- ఘనంగా సత్కరించిన ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా కమిటీ
- జిల్లా అధ్యక్షుడు ఆల్లంపాటి పెంచల్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టర్‌గా పని చేస్తూ బదిలీపై వెళ్తున్న ఓ ఆనంద్‌ను శుక్రవారం ఏపీ ఆర్ ఎస్ ఏ నాయకులు కలిసి ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఏ పీ ఆర్ ఎస్ ఏ నెల్లూరు అధ్యక్షుడు అల్లంపాటీ పెంచల్ రెడ్డి మాట్లాడుతూ 14 నెలలుగా నెల్లూరులో కలెక్టర్ గా, ఓ ఆనంద్ రెవిన్యూ ఉద్యోగుల విషయంలో అనేకసార్లు సహాయం అందించారన్నారు రెవెన్యూ క్రీడల విషయంలో, రెవెన్యూ ఉద్యోగుల ఎన్నికల విషయంలో, అధికారుల బదిలీ విషయంలో ఎంతో సహాయ సహకారాలు అందించారన్నారు అన్నారు. కలెక్టర్ బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని అనంతపురం జిల్లా కలెక్టర్ బదిలీ కావడంతో ఏపీ ఆర్ ఎస్ ఏ నెల్లూరు కలెక్టర్‌ను ఘనంగా సత్కరించింది. కలెక్టర్ తాను తీసుకెళ్లిన ప్రతి పనిని ఎంతో ఓర్పుగా విని ఆ పనులకు తన ప్రోత్సాహాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంగ నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ శుక్లా దంపతులు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లా ఐఏఎస్ శుక్రవారం నెల్లూరు కలెక్టర్‌గా ,బాధ్యత లు స్వీకరించనున్నారు. ఈ మేరకు శనివారం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని సతీసమేతంగా దర్శించారు, వారికి ఆలయ ఈవో శీనా నాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం కలెక్టర్ దంపతులు అమ్మవారి వేద ఆశీర్వచనం అందించగా ఈవో సీనా నాయక్ అమ్మవారి ప్రసాదంతో పాటు అమ్మవారి ఫోటోని అందజేశారు.

## రెండున్నర కిలోల గంజాయి పట్టివేత

పోతిరెడ్డి పాలెం లో ఇది సంగతి



**కోవూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ పి దయాసాగర్ ఆదేశాల మేరకు. అసిస్టెంట్ సూపరిన్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి అనుమతితో శుక్రవారం వెంకటేశ్వర వద్ద ఎస్.కె.మోలాలి అనే వ్యకిని అదుపులో తీసుకొని విచారించగా అతని వద్ద 300 గ్రాముల గంజాయి దొరికింది అతని ఇచ్చిన సమాచారం మేరకు కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంగ్రామానికి చెందిన అరవ ఓమ్రేష్ అదుపులో తీసుకొని అతని వద్ద నుంచి రెండున్నర కిలోల గంజాయిని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ దాడులలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి అనిత సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ పూర్ణ కుమార్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుమార్ ఎం.కరణ్ సింగ్ ఎన్ ప్రసాద్.ఎక్సైజ్‌పోలీసులు ఎన్.మునిరాజ్‌కుమార్ ఎం.వెంకట్రావు కె.రమణయ్యతదితరులు ఉన్నారు.

## రాకపోకలకు ఇబ్బందిగా మారిన నీటి ప్రవాహం

..బ్రిడ్జి నిర్మించాలంటున్న ప్రజలు



**రాపూరు, సెప్టంబరు 12, ప్రభాతవార్త** మండలంలోని మిట్టపల్లి గ్రామ సమీపంలో వున్న చప్టాపై నిటి ప్రవాహం ఎక్కువై మిట్టపాళెం, చుట్టుపాళెం, నాయినపల్లి గ్రామాలతో పాటు, సైదాపురం మండలంలోని కృష్ణా రెడ్డిపల్లి, గులిమిచెర్ల, తోసం గ్రామాలకు వెల్లే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కండలేరులో నిటి మట్టం పెరిగినప్పుడు పికప్ ఏరు నుండి నీరు వచ్చి ఈ చప్టాపై మొకాలి లోతుపోన నీరు పారుతుంది. దీంతో ఈ నీటి ప్రవాహం వున్నన్ని రోజులు ఈ గ్రామాలకు వెల్లేందుకు ప్రజలు సంక్రాంతిపల్లి నుండి తెలుగుగంగ కాలువపై సుమారు 10 కిలోమిటర్లు ఆదనంగా ప్రయాణించాల్సిన పరిస్థితి వుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిట్టపాళెం వద్ద వున్న చప్టాపై బ్రిడ్జిని నిర్మించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# వినియోగదారులకు మంచి సేవలను అందించి జిల్లాకు మంచి పేరు తీసుకురండి

ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కే.సంతోషరావు




**నెల్లూరు, సెప్టెంబర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** వినియోగదారులకు మంచి సేవలను అందించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కే.సంతోషరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కే.సంతోషరావు మాగుంట లేఔట్‌లోని హెచ్ఎన్ఆర్ కళ్యాణ మండపం నందు నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్స్, కోవూరు డివిజన్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎండీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌ను మెరుగు పరిచేందుకు ప్రతి ఒక్క అధికారి సిబ్బంది కృషి చేయాలని వ్యూహాత్మక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసు కోవాలని సమర్ధవంతమైన విద్యుత్ సేవలను నగర గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది వినియోగదారులకు అం దించడం ద్వారా ముఖ్య పాత్రనుపోషిస్తున్నామని అయితే ప్రజనమ్మకాన్ని పెంపొందించడమ సేవలకు సంతృప్తిని కల్పించడం, సమాజంలో సాన్నిహిత్యం పెంచడం ఎంతో అవసరమని తెలిపారు. **మిగతా 2 పేజీలో**

# అనధికార లేఅవుట్లను ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్దీకరించుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలో నుడా నిబంధనలు పాటించకుండా అనధికార లేఅవుట్లు 123 ఉన్నాయని, వాటిని ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్దీకరించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం నుడా అధికారులతో కలిసి లేఅవుట్ రెగ్యులేషన్స్ స్కీమ్‌పై అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి అనధికార లేఅవుట్లు కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడడమే కాకుండా ప్లాట్లు కొనుగోలు చేసిన వారు కూడా నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనధికారంగా వేసిన లేఅవుట్లలో ప్రజా ప్రయోజనం కోసం వదలాల్సిన 10% శాతం స్థలాన్ని వదలలేదన్నారు. ఇటువంటి వారిలో అవగాహన కల్పించి 7% శాతం అపరాధ రుసుము కట్టించుకోవడంతో సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ఇటువంటి అక్రమ లేఅవుట్ల విషయంలో ఆదిలోనే అధికారులు కఠినంగా వ్యవహరించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి రాదన్నారు. ప్రస్తుతం కోవూరు నియోజకవర్గంలో గుర్తించిన 123 అనధికార లేఅవుట్లు 90% శాతానికి పైగా గత ప్రభుత్వంలో వేసినవే అన్నారు. ఈ అక్రమ లేఅవుట్లు నుంచి వసూలు చేసిన అపరాధ రుసుము ద్వారా స్థానికంగా రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని రియల్ ఎస్టేట్ యాజమానులతో పాటు ప్లాట్లు కొనుగోలు చేసిన వారు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో 14% శాతం ఉన్న అక్రమ లేఅవుట్ల రెగ్యులైజేషన్ ఫీజును కూటమి ప్రభుత్వం 7% శాతానికి తగ్గించిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు నుడా అనుమతులు ఉన్న లేఅవుట్లలోనే ప్లాట్లు కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. 2025 అక్టోబర్ 30వ తేది లోపల ఎల్ఆర్ఎస్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లతో పాటు జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట విజయలక్ష్మి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి, జొన్నవాడ ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీపీ పార్వతి, ఏఎంసీ చైర్మన్ వంశీకృష్ణారెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, నుడా అధికారులు అల్లంపాటి పెంచలరెడ్డి, హిమబిందు, ఐదు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# చేసేది మంచి పనే.... ముందు చూపుండాలి

## ముంబాయి రహదారిలో డ్రైనేజి తీయ్యడంపై సర్వత్రా విమర్శలు



**బుచ్చి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** చేసేది మంచి పనే అయిన్పటికి..ముందు చూపు ఉండాలని.. పలువురు పెద్దలు చెబుతుంటారు. మార్చి,ఏఫ్రిల్ ఎండాకాలంలో చేయాల్సిన పనిని వర్షాకాలం, దానికి తోడు దసరా సమయంలో ముంబాయి రహదారి పూడిక తీసే కార్యక్రమానికి నగరపంచాయితీ పాలకులు,అధికారులు శ్రీకారం చుట్టడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తుంది. ఈనెల 13 నుండి అల్ప పీడనం అని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. ఈ సమయంలో డ్రైనేజి పూడికతీతలు అని చెప్పడంతో వ్యాపారస్తులు అందరుస్వచ్చందంగా అడ్డాలు తొలగించారు. డ్రైనేజి పైన పగలగొట్టారు. గత రెండు రోజుల నుండి వర్షాలు కురుస్తున్నాయి. ఈ సమయంలో పూడిక తీయడం అసాధ్యం. పూడిక కూడా పరిపూర్ణంగా తీయ్యలేరు. వ్యాపారస్తులందరు లబోదిబో మంటున్నారు. ముందే వ్యాపారాలు అంతంత మాత్రంగా ఉన్నాయి.దానికి తోడు డ్రైనేజిలు పూడిక పేరుతో ఇళ్ళ ముందు పగలగొట్టుకున్నాం. ఈసమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుంది. మా వ్యాపారాల పరిస్దితి ఏమిటి అని వాపోతున్నారు.కనీసం కొట్టు బాడుగు కూడా కట్టలేని పరిస్థితి అంటు వాపోతున్నారు.నాయకులు అధికారులు పూడిక తీయాలన్నా ఈ వర్షాలు ఆటకంగా ఉన్నాయి. ఏదిఏమైనప్పటికి ముందు చూపు లేకుండా చేసే పనుల వల్ల అందరు ఇబ్బందులు పడతారన్నది నగ్న సత్యం.

## ఆర్డీఓ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇంటర్వ్యూలు



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** నెల్లూరులోని ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం నెల్లూరు డివిజన్లోని వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ హెల్పర్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 4



అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు 66 హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీఓ ఎస్ఎస్ అనూష, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ బి.హేనా సుజన్, సీడీపీఓ అరుణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు కేబీ నాయుడు తదితరులు అంగన్‌వాడీ కార్యకర్తలను, హెల్పర్లను ఇంటర్వ్యూ చేశారు. కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో 4 అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు, అప్లై చేసుకున్న వారిలో 13 మంది అర్హత పొందగా ఇందులో హాజరైన 12 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి, నలుగురు అంగన్‌వాడీ కార్యకర్తలను ఎంపిక చేశారు. అలాగే 66 అంగన్‌వాడీ హెల్పర్లకు కూడా ఇంటర్వ్యూలు జరిగాయి. బుచ్చి, కోవూరు 10, సైదాపురం 4, ఇందుకూరుపేట, టీపీ గూడూరు 11, వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు మండలాల్లో 16, నెల్లూరు అర్బన్, నెల్లూరు రూరల్ మండలాల్లో 25 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికలు చేశారు. ఇందులో 66 హెల్పర్ పోస్టులకు గాను 165 మంది అప్లై చేసుకోగా అందులో 139 మంది హాజరైనట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ హేనా సుజన్ తెలిపారు. వీరిలో 66 మంది హెల్పర్లను ఎంపిక చేసినట్లు వివరించారు. త్వరలో వీరందరిని ఆయా అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించనున్నారు.

## ప్రతి ఇంటికి మంచి నీటిని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే





**కందుకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచి త్రాగునీరు అందించే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని ప్రశాంతి థియేటర్ ఎదురు బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పైపులైను మరియు ఇంటింటికి మంచినీటి కుళాయిలను శుక్రవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఆ ప్రాంతం మహిళలు తమకు మంచినీటి పైపులైను లేదని తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నామని మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయవలసిందిగా కోరారని, ప్రాంత మహిళల కోరిక మేరకు నేడు మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయిల ద్వారా మంచినీరు అందించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు ఆల్ భాష పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, షేక్ రఫీ, షబ్బీర్, కరిముల్లా, పద్మనాభుని సత్యం రమణయ్య, పేర్నమిట్ట శీను మస్తాన్, రసూల్, చదలవాడ కొండయ్య చిలకపాటి మధుబాబు బెజవాడ ప్రసాద్, పోకూరి రాంబాబు, కూనం నరేంద్ర, కల్లూరి శైలజ, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, తలమంచి బ్రహ్మయ్య, చుండూరు శ్రీను, మేద మల్లికార్జున, సవిడబోయిన వెంకటకృష్ణ షేక్ నజీర్, రూబీ, జియావుద్దీన్, ఖాదర్ బాషా, కాకుమాని ప్రవీణ్, చక్క కేశవ మరియు ఇతర ముఖ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు

## పారిశ్రామిక అభివృద్ధికి సహకరించండి

- భూములు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- భూములు కోల్పోయిన కుటుంబాల్లో ఉద్యోగానికి మొదటి ప్రాధాన్యత. - ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** పారిశ్రామిక అభివృద్ధి కోసం భూములు కోల్పోయిన ప్రతి ఒక్క రైతు కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు భరోసా ఇచ్చారు.గుడ్లూరు మండలం రావూరు గ్రామంలో రైతులతో శుక్రవారం ఉదయం సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ తో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గ్రామసభలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం త్వరలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని దానికోసం భూములు కోల్పోతున్న ప్రతి ఒక్క రైతుకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రామంలో రైతులకు ఏవైనా భూ సమస్యలు ఉంటే అర్జీలు ద్వారా సమర్పించినచో అధికారులు వాటి సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తారని తెలిపారు.భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందనీ రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో గుడ్లూరు మండల తాసిల్దార్ విజయభాస్కర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం



**కోవూరు,సెప్టెంబరు12 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ముందస్తు హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ భారత జాతీయోధ్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని 1949 సెప్టెంబర్ 14వ తేదిన రాజ్యాంగంలోని 351 అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 14వ తేదిగా హిందీ భాష దినోత్స వాన్ని జరుపుతూనే ఉన్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే భాషలలో హిందీ భాష రెండవది కావడం గమనార్హమన్నారు. హిందీ భాష చాలా వరకు సంస్కృతం నుంచి గ్రహించబడిందన్నారు. ఇటువంటి హిందీ దివస్ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవడం మంచిదన్నారు. విద్యార్థులు జాతీయ భాష అయిన హిందీ చదవడం, రాయడం మాట్లాడడం కూడా నేర్చుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, కామాక్షమ్మ, హమీమ్‌లు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు అందరినీ అలరింపజేశాయి. హిందీ పాటలకు లయబద్ధంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కండలేరులో 44.420 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),సెప్టంబరు12ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో శుక్రవారం ఉదయం నాటికి జళాశయంలో 44.420 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జళాశయంలోకి 9000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1545 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు,హైలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1685 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన ఏవో శ్రీలక్ష్మి




**విడవలూరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండలం లోని పార్లపల్లి రైతు సేవ కేంద్రంలో రైతులకు నవధాన్యాల సాగుపై మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక మోతాదులో యూరియా వాడకం వలన భూమిలో క్షరత్వం పెరగడమే కాకు ండా చీడపీడలు పెరిగే అవకాశం ఉంటుందని తెలి పారు. రైతులందరూ యూరియా వినియోగాన్ని తగ్గిం చి జీవన ఎరువులు అలాంటి అవలంబించాలని వివరించి కోరారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని పంట నమోదు వివరాలు ప్రకారం మాత్రమే రానున్న రోజుల వ్యవసాయ శాఖ ద్వారా పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏఏ శ్వేత లేక, సర్పంచ్ స్వాతి, సొసైటీ సీఈఓ రాగయ్య, స్థానిక రైతు అడపాల జనార్దన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యం బాధితుడికి జనసేన ఆర్దిక సహాయం



**సీతారామపురం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** కంటి సంబందిత ఆరోగ్య సమస్యల కారణంగా చూపు కోల్పోయి వైద్యచికిత్సలు చేయించు కుం టున్న సీతారామపురంలోని సినిమాహాల్ వీధికి చెందిన ఎడమ కంటి సుబ్రమణ్యం అనే నిరుపే దకు వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపా యాలను నాసేవ. నాకోసం.నావంతు కమీటి మెంబర్ ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు బోగినేని కాశీరావు అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎడమ కంటి సుబ్రమణ్యంను పరామర్శించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బోగినేని కాశీరావు మాట్లాడుతు నిరుపేద అయినటువంటి సుబ్రమణ్యం అందరికి సుపరిచితుడని చిన్న వయస్సు లోనే కంటి చూపుకు సం బందించిన ఇబ్బందులు రావడం తీవ్రంగా బాధించిందని అన్నారు.బాధిత కుటుంబాన్ని జనసేన పార్టీ తరపున అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు.అదే విధంగా ఉదయగిరి శాస నస భ్యులు కాకర్ల సురేష్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపడతామని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి మండల మాజీ కన్వీనర్ ముత్తం శెట్టి చెన్నవ కేశవులు మండల జనసేన నాయకులు బోగినేని కాశీరత్తయ్య,నీటి సంఘం అద్యక్షులు నీలి రత్తయ్య, జడ్‌పి హైస్కూల్ కమీటి చైర్మన్ తోట ఏడుకొండలు, తదితరులు పాల్గోన్నారు.

## సర్పంచ్ మనుమరాల్ని ముద్దుడాల్ని ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 12 ప్రభాత వార్త :** బుచ్చి రెడ్డిపాలెం మం డలం మునులపూడి గ్రామ వైసిపి నాయకులు ,సర్పంచ్ పత్తి వెంకటర మణ ారెడ్డి మ నుమరాలు ఉయ్యాల పంక్షన్ కార్యక్ర మంలో వైసిపి రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గో న్నారు. కొద్దిసేపు పాప ను ఎత్తుకొని ముద్దు దారు. వెంట మండల పార్టీ అధ్యక్షు లు చెర్లో సతీ ష్‌రెడ్డి, పలు వురు వైసిపి నాయకులున్నారు.

## ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు12 ప్రభాతవార్త :** కోవూరులోని నేతాజీనగర్‌లో ఉన్న ట్రాన్స్‌క ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈకార్యక్రమానికి చైర్మన్‌గా వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులుగా జి. మధుక ుమార్, స్వతంత్ర సభ్యులుగా డబ్ల్యూ విజయలక్ష్మితో పాటు ట్రాన్స్‌కో కోవూరు డివిజన్ ఈఈ కె. రమేష్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో విద్యుత్ వినియోగదారులకు సంబంధించి దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే రాత పూర్వకంగా ఇచ్చి వాటిని పరిష్కరించుకునే అవకాశం కూడా ఏపీఎస్‌పీడీసీఎల్ కల్పించిందన్నారు. ఈ సందర్భంగా 4 అర్జీలను విద్యుత్ వినియోగదారుల నుంచి స్వీకరించారు. వచ్చిన ఈ అర్జీలను నిశితంగా పరిశీలించి తగు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె. మధుసూదన్‌రెడ్డి, సీహెచ్ సతీష్, బి. సురేంద్ర, వెంకటేశ్వర్లు, నాలుగు మండలాల ట్రాన్స్‌కో ఏఈలు, ఈఆర్‌వో కార్యాలయ అధికారుల ఉద్యోగులు పాల్గొన్నారు.

## అప్పసముద్రం బాణాసంచా ప్రమాద బాధితులను పరామర్శించిన బీజేపీ నాయకుడు రమేష్‌రెడ్డి



**ఉదయగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** అప్పసముద్రం గ్రామం లో ఇటీవల బాణాసంచా ప్రమాద బాధితులను పరామర్శించిన ముడ మాల రమేష్‌రెడ్డి ప్రమాద బాధితులకు పండ్లు పలహారాలు అందజేశారు. అలాగే హెల్త్ వర్కలను సన్మానించారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాకు ఎంతో తోడ్పాటు అందించారని అప్పసముద్రం ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆవుల రోశయ్య యాదవ్, వెంకట స్వామి నాయుడు, షాజహాన్, దుత్తలూరు, బీజేపీ అధ్యక్షుడు హరిగోపాల్‌రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** విద్యా రంగ సమస్య లను పరిష్కరించాలని విద్యార్థి హక్కు లను భంగం కలిగించే ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ పిడిఎస్యు నెల్లూరు జిల్లా కార్యవర్గం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహి ంచారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీఎం బర్స్మెం ట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాల విలీనాన్ని ఆపాలని జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సంక్షేమ వస్తి గృహ విద్యార్థుల మెస్ కాస్మెటిక్ చార్జీలను 3000 రూపాయలకు పెంచి కస్తూరి బా గాంధీ విద్యాలయ విక్రమ సింహపురి యూనివర్సిటీల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నెల్లూరు జిల్లా కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం సునీల్, షారుక్, ఆసిర్, అన్వర్, మస్తాన్, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 15లోగా రేషన్‌కార్డుల పంపిణీ పూర్తిచేయాలి



**కలిగిరి, శెప్టంబర్12,ప్రభాతవార్త;** ప్రభుత్వం నూతనంగా అందజేసిన డిజిటల్ రేషన్‌కార్డుల పంపిణీ ఈనెల 15వ తేదీలోగా 100శాతం పూర్తి చేయాలని కలిగిరి మండల ఇన్చార్జీ తాసిల్దారు గిరీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలిగిరిమండలంలోని రేషన్ షాపు డీలర్లతో తాసిల్దారు తమ చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ సరుకులను నేరుగా లబ్దిదారులకు అందజేసే క్రమంలో పారదర్శకంగా డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందన్నారు. ఈకార్డుల పంపిణీ 15లోగా పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున ప్రతి డీలరూ తప్పనిసరిగా ఈపని పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగారేషన్ సరుకుల విషయంలో ప్రతి లబ్దిదరునికీ రేషన్ చేరేవిదంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు.

## ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి వేడుకలు



**తోటపల్లిగూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** శుక్రవారం నరుకూరు సెంటంలోని ఆటో యూరియన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఆటో యూనియన్ కార్యదర్శి గోపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటపల్లి గూడూరు మండల సీఐటీయు కార్యదర్శి మారుబోయిన రాజా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల నాయకత్వం జేఎన్‌యూ కాలంలోనే విద్యార్థుల హక్కుల కోసం, ప్రజాస్వామ్య విద్య విధానం కోసం పోరాడాలని, కార్మిక- రైతు ఉద్యమాలు కార్మికుల వేతనాలు, రైతుల రుణ మాఫీ, ఎంఎస్పీ కోసం కఠినంగా పోరాడాలని ఆయన గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ అత్యాచార పాలన, దమనకాండకు వ్యతిరేకంగా ఎల్లప్పుడూ నిలబడి, ప్రజాస్వామ్య హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని, సమాజ సమానత్వం, కుల, మత, భాష తేడాలు లేకుండా అందరి హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని ఆయన తెలిపారు. సమాజ చైతన్యం తన ప్రసంగాలు, రచనల ద్వారా శోషిత వర్గాలలో చైతన్యం నింపారని అన్నారు. జాతీయ ఏకత్వం, దేశంలో విభజన కాదని, ఐక్యతే అభివృద్ధికి దారి అని ప్రజలకు అవగాహన కల్పించిన మహోన్నత నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు పాకం పోలమ్మ, తులసమ్మ, పాపమ్మ, ఆటో వర్కర్స్ శ్రీను, భాష, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి మెరుగైన సేవలు అందించండి : నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీ మాలిక్



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** నగరంలోని డీలర్లు అర్హులందరికి ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్ సరుకులు అందించాలని నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీ మాలిక్ తెలిపారు. నెల్లూరులోని అర్బన్ ఎమ్మార్వో కార్యాలయంలో ఆయన శుక్రవారం ప్రభాత వార్తతో మాట్లాడారు. ప్రభుత్వం అందించే సరుకులన్నీ, అర్హులైన ప్రజలందరికి అందేలా రేషన్ డీలర్లు జవాబుదారీతనంతో పని చేయాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు నిరంతర పక్రియగా కొనసాగుతుందన్నారు. నెల్లూరు అర్బన్ ప్రాంతంలో 75%శాతం నూతన రేషన్ కార్డులను డీలర్ల ద్వారా పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన 25% శాతం కార్డులను కూడా సకాలంలో అందజేయడం జరుగుతుందన్నారు. 6 వేల కార్డులను నూతనంగా అందించామని తెలిపారు. మిగిలినవన్నీ పాత కార్డు స్థానంలో ఉన్న నూతన కార్డులని వెల్లడించారు. అనంతరం తన కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీఆర్వోలు సేవలు అందించాలని సూచించారు. ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డుల సమస్యలు, వివిధ సర్టిఫికేట్ల కోసం వచ్చే ప్రజల సమస్యలు, సకాలంలో పరిష్కరించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**- సహాయ మలేరియా నివారణ అధికారి నాగార్జునరావు**



**నెల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త - వైద్యం** వ్యక్తిగత పరిశుభ్రత, పరి సరాల పరిశుభ్రత కలిగి ఉంటే వ్యాధు లు ధరిచేరవని సహాయ మలేరియా నివారణ అధికారి వి.నాగార్జునరావు తెలిపారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా నెల్లూరులోని పలు ప్రాంతాల్లో వైద్య సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. నగరంలోని సుబేదారు పేట, రామాలయం వీధి, చింతారెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రంపై ప్రజలను చైతన్యం చేశారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న దృష్ట్యా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నెల్లూరురిజర్వు సబ్ యూనిట్ అధికారి ఓ.జయరాం, నెల్లూరు అర్బన్ సబ్ యూనిట్ అధికారి శాంసన్‌బాబు, హెల్త్ అసిస్టెంట్ ఎస్‌కే సుభాని, బి.అనిల్ కుమార్, వార్డు హెల్త్ కార్యదర్శులు ఎస్‌కే అక్తరున్నిసా, టి.హైమావతి, ఆశాలు కే.వెంకట రమణమ్మ, సుపోరా తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మంచి సేవలను అందించి జిల్లాకు మంచి పేరు తీసుకురండి



**మొదటి పేజీ తరువాయి** పారదర్శకత, బాధ్యతను పెంపొందించమని, వినియోగదారులకు సమయానికి సేవలు అందించమని, విద్యుత్ సేవల సురక్షిత , సమర్ధ వాడుకపై అవగాహన పెంపొందించమని, గ్రామీణ, నగర ప్రాంతాల్లో విద్యుత్ సేవల అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. వినియోగదారులు తమ బిల్లు వివరాలను, సేవల స్థితి, ఫిర్యాదు నమోదు, చెల్లింపులు చయగలిగే యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని తెలిపారు. ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, అత్యవసర సేవల కోసం ఫీల్డ్ టీమ్ సత్వర స్పందన అందించాలని, సాంకేతిక పరిజ్ఞానం, సిబ్బంది నిర్వహణ ద్వారా సేవ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడం అవసరం అని తెలిపారు. వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించడమే మన ప్రధాన కర్తవ్యం అని కాబట్టి ఈ విషయంలో ఇంప్రూవ్‌మెంట్ లేకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్క స్టాఫ్ వినియోగదారులతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశకాలకు దగ్గర కావాలని తెలిపారు. సెక్షన్ ఆఫీసర్స్ మీ సెక్షన్స్ లో వర్కులు జరిగేటప్పుడు అక్కడే ఉండి వర్క్‌ను పరిశీలించాలని అప్పుడే వినియోగదారులకు దగ్గర అవుతారని తెలిపారు. అలాగే పీఎం సూర్యఘర్ సోలార్ విద్యుత్‌కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు మునుపు రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారని, వారి దగ్గర నుంచి మ్యాండేటరీ ఫామ్స్ కలెక్ట్ చేయాలని ఇది యుద్ధ ప్రాతిపదికన చేయాలని గవర్నమెంట్ వారు ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఫ్రీగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తున్నారని, అలాగే బీసీ కులాల వారికి 20 వేల రూపాయలు అదనంగా సబ్సిడీ ఇస్తున్నారని ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఈ పని చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఆర్డీఎస్ఎస్ స్కీం ద్వారా గ్రామీణ విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి- పారిశ్రామికరణకు స్వీకారంః జిల్లాలో ఆర్‌డీఎస్ఎస్ ద్వారా 400 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, 336 వ్యవసాయ ఫీడర్లను ఏర్పాటు చేస్తున్నారని జిల్లా అంతట ఈ పనులు జరుగుతున్నాయని ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్ వేగంగా పెరుగుతుందని, రైతులకు వ్యవసాయ పీడర్స్ ప్రత్యేకంగా ఏర్పాటు కావడం వల్ల వ్యవసాయానికి నిరాటంకంగా విద్యుత్ అందించడమే కాకుండా ఇతర వాణిజ్య గృహ వినియోగదారుడు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉంటుందని, ప్రతి గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించడంలో గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కోల్డ్ స్టోరేజ్‌లు వర్క్ షాపులు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి తక్కువ ధరకు స్థలాలు అందుబాటులో ఉండడం తక్కువ పెట్టుబడితో పరిశ్రమ నెలకొల్పడానికి ఇది చక్కటి అవకాశంగా మారనుందని దీంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఆర్థికాభివృద్ధి ప్రాంతీయ పారిశ్రామిక దోహదపడుతుందని తెలియజేశారు. వినియోగదారులకు అంతరాయాలు లేని మెరుగైన విద్యుత్‌ను అందించడం విద్యుత్ ఉద్యోగిగా మన ప్రధమ కర్తవ్యం అని ఏదైనా చిన్న అంతరాయం కలిగినప్పుడు వెంటనే వినియోగదారులు తెలిసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసులు పెండింగ్లో ఉంటే వెంటనే వాటిని మంజూరు చేయాలని రైతులను ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని వెంటనే వారికి సర్వీసులు మంజూరు చేసి వర్క్ కంప్లీట్ చేయాలని తెలిపారు. సిబ్బంది, అధికారులు వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోని కాపురం ఉండాలని అలా ఉండడం వల్లనే వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించగలమని కాబట్టి ప్రతి ఒక్కరు హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలని లేకపోతే వారి టీఏ బిల్లులు మంజూరు చేయవద్దని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో డైరక్టర్ టెక్నికల్ కే.గురవయ్య, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీధర్, నెల్లూరు రూరల్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సోమశేఖర్‌రెడ్డి, కోవూరు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కే.రమేష్ చౌదరి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కనస్ట్రక్షన్ కే.పరందామయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, ఓఅండ్ఎం స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కుర్రపల్లి బీసీ కాలనీ పాఠశాల తనిఖీ



**ఉదయగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని విద్యాశాఖాదికారి టి.వెంకటేశ్వర్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి బీసీను తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి ఆన్‌లైన్ అటెండెన్స్, అసెస్మెంట్ బుక్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యా ర్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్‌లను,అసెస్మెంట్ బుక్‌లెట్ విదానాలనకు ప్రభుత్వం స్వస్తిపకాలి; ప్రభుత్వానికి ఎపిటిఎఫ్ డిమాండ్



**కలిగిరి, శెప్టంబర్12, ప్రభాతవార్త;** పాఠశాల విద్యార్థులకు విద్యాబోదన చేయడంలో తలెత్తుతున్న యాప్‌లను ప్రభుత్వం వెంటనే తొలగించాలని ఎపిటిఎఫ్ 257 టీచర్స్ పెడరేషన్ కలిగిరి మండల శాఖ ప్రభుత్వాని డిమాండ్ చేసింది. ఈసందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ఉద్యోగులు ఉపాధ్యా యులు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఆర్థిక బకాయిలు విడుదలచేయడంలోగానీ ఉద్యోగులకు సమ యానుకూలంగా జరగాల్సి న ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంలోగానీ , పెరుగుతున్న ధరలకుఅనుకూలంగా వేతనాలు సవరణలుగానీ, కరువుబత్యం మంజూరు చేయడం లాంటివి పట్టించుకోండంలేదన్నారు.ఈ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం 3మాసాలు కాస్తున్నా ఉద్యోకులసమస్యల్ని పరిష్కరించలేదన్నారు.ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఆర్థిక వేతనాలను గమనంలోనికి తీసుకొనితాము పెట్టిన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెడింగ్‌లోఉన్న 4డిఏలను వెంటనే విడుదల చేయాలి.సిపియస్ రద్దుచేయాలి. మెమో నంబర్57ను తక్షణం వెంటనే అమల్లోకి తీసుకురావాలి.12వ పిఆర్‌సి కమీక్షన్ను నియమించిఐఆర్ ప్రకటిం చాలి.అన్నిరకాల బకాయిల్ని వెంటనే చెల్లించాలి.ఈహెచ్ యస్ పరిమితిని 25లోలకు పెంచాలి. యాప్‌లను, అసెస్మెంట్‌బుక్‌లెట్ విదానాలను రద్దుచేసి ఉపాధ్యాయులను బోదనలకే పరిమితి చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ మెమొరాండానికి కలిగిరి మండల తాస్దిరుకు అందజేశారు. ఈకార్యక్రమంలోఎపిటిఎఫ్ 257శాఖరాష్ట్ర కౌన్సి లర్ ఇ.రమణయ్య,మండల శాఖ అద్యక్ష ప్రదాన కార్యదర్సి లు ఎయల్. ప్రసాద్, యస్‌కె. నాయబ్ రసూల్,జిల్లా కౌన్సిల్ డివి. రాంమోహన్, అమీర్‌బాషా,పుల్లా ప్రకాష్‌రావు,లెక్కల శ్రీనివా సులు,టి. హజరత్తయ్య, కాకు కొండల రావు,గుమ్మారవి, యన్. లక్ష్మయ్య,యస్‌కె. మంజాన్, యం. శ్రీనివా సులు, కె. అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించి వ్యాధుల తీవ్రతను తగ్గించండి : జిల్లా మలేరియా నివారణ అధికారి హుస్సేనమ్మ



**నెల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త -వైద్యం** వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి రోజు లార్వా సర్వే, ఫీవర్ సర్వే చేపట్టి ప్రజల్లో ప్రబలుతున్న వ్యాధులను తగ్గిం చేందుకు కృషి చేయాలని, జిల్లా మలేరియా నివారణ అధికారి హుస్సేనమ్మ ఆదేశించారు. శుక్రవారం నెల్లూ రులోని యూకో నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం పరిధిలోని ఆకుతోట సచివాలయ పరిధిలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కూడా పరిశీ లించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా వారికి కేటాయించిన ఇండ్లను ఆరు రోజులకు విభజించి ప్రతి రోజు లార్వా సర్వే చేయాలని సూచించారు. ఫ్రైడే డ్రైడే పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది, తప్పనిసరిగా రక్తపూతలను తీసి ల్యాబ్‌కు ప్రతి బుధ వారం, ప్రతి శనివారం ఇవ్వాలని కోరారు. లార్వా సర్వే, ఫీవర్ సర్వే ప్రతి రోజు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ మస్తాన్, ఏఎ న్ఎం నూర్జహాన్, ఆశా కార్యకర్తలు సుజిత, రుబీనా, పట్టణ మలేరియా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి పట్టణంలో విద్యుత్ కు అంతరాయం

**కావలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** కావలి పట్టణం పుల్లారెడ్డి నగర్ సబ్ స్టేషన్ , రాజీవ్ నగర్ సబ్ స్టేషన్ మద్దురుపాడు సబ్స్టేషన్ పరది లో నేడు రెండవ శనివారం సెలవు కారణంగా ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడునని కావలి టౌన్.1 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు చెట్ల కొమ్మలు, వైర్ల మీద పడిన చెట్లను తొలగించుట కొరకు మరియు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తుల కొరకు, సబ్స్టేషన్ మెయింటినెన్స్ కొరకు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు ప్రజల అవసరాలను బట్టి ముందుగానే నీళ్లను, మిగతా కార్యక్రమాలు సమకూర్చుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు, ముందుగానే పని అయిపోయిన యెడల ముందుగా విద్యుత్ సరఫరా ఇవ్వబడునని తెలియజేశారు కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు

## గంధమహోత్సవాన్ని విజయవంతం చేయండి : ఆర్‌డిఓ పావని



**అనుమసముద్రంపేట , సెప్టెంబరు12,ప్రభాతవార్త :** సెప్టెంబర్ 18న జరగనున్న ఏఎస్‌పేటలోని శ్రీహజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌రసూల్‌వారి 252వ గంథ మహోత్స వాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు ఆర్‌డిఓ పావని పేర్కొన్నారు. రాష్ట్ర దేవాదాయ -ధర్మా దాయ శాఖామంత్రి ఆనం రామనా రాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు ఆర్‌డిఓ బి.పావని ఆధ్వర్యంలో గంథోత్స వానికి చేపట్టాల్సి న ఏర్పాట్లపై సమీక్షించారు. ఆత్మకూరు ఆర్‌డిఓ పావని రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ అబ్బురి రమేష్‌నాయుడు, సంగం సిఐ వేమారెడ్డి, సర్పంచ్ షేక్ జిలానీబాషా, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్‌రెడ్డి, దర్గా ఇఒ షేక్ మహ్మద్ హుస్సేన్, మండల ప్రధానకార్యదర్శి ఖార్‌బాషా వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామంలోని పార్కింగ్ స్థలాలను యాత్రికులకు కల్పించే వసతులను పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాల యంలో అధికారులతో గంథోత్స వ ఏర్పాట్లపై సమీక్షించారు. గంథమహోతవ విజయవంతానికి అధికారు లు, నాయకులు అందరూ కృషి చేయాలని , భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకో వాలని ఆర్‌డిఓ ఆదేశించారు. పార్కింగ్ స్థలాల్లో మంచినీటి వసతి, విద్యుత్, లైటింగ్ ,టాయిలెట్స్, ప్రత్యేక వైద్యశి బిరం తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య పనులనఉ ముమ్మరంగా చేపట్టాల న్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ అనిల్‌కుమార్, ఎస్ఐ సైదులు, వివిధ శాఖల అధికారులు పాల్గొ న్నారు.

## ఘనంగా సీతారం ఏచూరి మొదటి వర్ధంతి వేడుకలు






**ఆత్మకూరు , సెప్టెంబరు12, ప్రభాతవార్త :** సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి, దివంగత సీతారం ఏచూరి సీతారం మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని ఆత్మకూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో మొదటగా సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మోహన్‌రావ్ మాట్లాడుతూ వారి జీవిత చరిత్రను పార్టీలో వారి విశిష్ట సేవల గురించి కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి దేవిడ్‌రాజు, మున్సిపాల్టీ మాజీ వైస్‌చైర్మెన్ సందాని, నాగేంద్ర, ఐద్వా మహిళా నాయకులు గుల్జార్‌బేగం, ఆవాజ్‌కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్దాని, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమిళనాడు పోలీసులను పరుగులు తీయించిన ఘనుడు

**– చెన్నై కోయంబేడు వద్ద టిఎన్ ఆర్టీసి బస్సును దొంగిలించిన ఘనుడు**







**ఆత్మకూరు, సెప్టెంబరు12, ప్రభాతవార్త :** ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జిరంజన్ సాహూ అనే వ్యక్తి చెన్నై పట్టణంలోని ప్రభుత్వ బస్సుల సముదాయం కోయంబేడు వద్ద నిలిపి ఉన్న తమిళనాడు ఆర్టీసి బస్సును డిపో నుండి గురువారం దొంగిలించి డ్రైవింగ్ చేసుకుంటూ రాష్ట్రం దాటుకొని ఆంధ్రాకు వచ్చేశాడు. డిపోలో బస్సు కనిపించకపోవడంతో తమిళనాడు అధికారులు బస్సులో అమర్చిన జిపిఎస్ ఆధారంగా నెల్లూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తమిళనాడు పోలీసుల సమాచారంతో అప్రమత్తమైన జిల్లా పోలీసు అధికారులు బస్సు నెల్లూరు జిల్లా నెల్లూరు–ముంబాయి రహదారిపై ఆత్మకూరు వైపుకు వెళుతున్నట్లు గుర్తించి ఆత్మకూరు స్టేషన్ వారికి సమాచారం ఇచ్చారు. దీంతో ఆత్మకూరు సిఐ గంగాధర్ వెంటనే తమ సిబ్బందిని అప్రమత్తం చేసి ఈ వాహనాన్ని ఆత్మకూరు ఎస్ఐ జిలాని, సాయి, వారి సిబ్బంది ద్వారా నెల్లూరుపాళెం వద్ద పట్టుకున్నారు. ఆ బస్సును స్వాధీనం చేసుకొని ఆత్మకూరు ఆర్టీసి డిపోకు తరలించారు. తమిళనాడు బస్సును ఆత్మకూరు పోలీసులు స్వాధీనం చేసుకున్న సమాచారంతో చెన్నై నుండి శుక్రవారం ఆర్టీసి అధికారులు , పోలీసులు ఆత్మకూరు చేరుకొని ఆత్మకూరు పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిని , ఆర్టీసి అధికారుల సహకారంతో బస్సును చెన్నైకి తీసుకు వెళ్ళారు. ఆత్మకూరు సిఐ గంగాధర్ సారధ్య ంలో స్థానిక ఎస్ఐలు జిలాని, సాయి, వారి సిబ్బంది చాకచక్యంగా బస్సును పట్టుకోవడంతో చెన్నై ఆర్టీసి సిబ్బంది, అధికారులు వీరికి అభినందనలు తెలిపారు. ఈ బస్సును దొంగిలించిన వ్యక్తి పూర్తి వివరాలు తెలుసుకొని తమిళనాడులో కేసు నమోదు చేస్తామని తమిళనాడు పోలీసులు అధికారులు తెలిపారు.

## దామిశెట్టి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ దామిశెట్టి సుధీర్ నాయుడు తండ్రి దామిశెట్టి శ్రీనివాసనాయుడు ఇటీవల మృతి చెందడంతో కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద వారి కుటుంబ సభ్యుల్ని శుక్రవారం సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు టీజెఆర్ సుధాకర్‌బాబు పరా మర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడారు దామిశెట్టి శ్రీనివాస నాయుడు తో మంచి సంబంధాలు ఉన్నాయని చేశారు. దామిశెట్టి శ్రీనివాస నాయుడు డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి విద్యా రంగానికి ఎన్నో సేవలు చేశారని తెలియజేశారు .రాజకీ యంగా అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకే గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి అని తెలిపారు. సుధీర్ నాయుడుకు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడుగారు, డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ దామిశెట్టి మల్లికార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు గారు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జలదంకి, సెప్టంబర్12, ప్రభాతవార్త:** జలదంకి మండలంలోని 5విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో శనివారం విద్యుత్‌సరఫరాలో అంతరాయం వుంటుందని మండల ఎపిఎస్‌పిడిసిఎల్ ఎఇ సునీల్‌కుమార్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపాడు. సబ్‌స్టేషన్‌లలో మరమ్మత్తులు కారణంగ ఈచర్యవుంటుందని కావున వినియోగదారులు సహకరించాలని కోరారు, ఉదయం 7గంటలనుంచి సాయంత్రం రెండు గంటలవరకు మైన్‌టినెన్సు తప్పదని కాబట్టి అందరు గమనించాల్సిందిగ ఆయన విజ్ఞప్తిచేశారు.

## ఉపాధ్యాయులు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి



**వరికుంటపాడు, సెప్టంబర్12, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఉద్యోగులు దీర్ఘకాలికంగ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎపిడిఎఫ్ మండల అద్యక్ష, ప్రదానకార్యదర్శులుడి బాల కృష్ణ, ఎం జిలానిబాషలు కోరారు. శుక్రవారం ఉద్యగులు ఎదురొ్కంటున్న సమస్యలపై ఎపిటిఎఫ్ ఆద్వర్యంలో తహ సీల్దార్ హేమంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగ వారుమాట్లాడుతు ఉద్యోగుల ,ఉపా ద్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శింస్తుందని పెండింగ్ లోవున్న నాలుగు డిఎలను వెంటనే విడుదలచేయాలని సిపిఎస్‌ను రద్దుచేసి మెమో 57ను తక్షణమే అమలు చేయాల న్నారు. 12వపిఆర్‌సి కమీషన్‌ను నియమించి ఐఆర్ ప్రకటించాలనిడిమాండ్‌చేశారు. యాప్‌లను అసిస్ మెంట్ బుక్‌లెట్ విదానాలను రద్దుచేసి ఉపాద్యాయులను విద్యాబోదనకే పరిమితంచేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శులు బాలకృష్ణ, మాల్యాద్రి, మండల కార్యవర్గ సభ్యులు బాషామొహిద్దీన్ ,మాల్యాద్రి ,లాజర్, నాగేశ్వరరావు, జయపాల్, పి మాల్యాద్రి, ఆర్ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కావలి రూరల్ మండలంలో విద్యుత్ కు అంతరాయం

**కావలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నేడు రెండవ శనివారం ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడునని కావలి రూరల్ మండల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో శుక్రవారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మండల పరిధిలో చెట్ల కొమ్మలు, వైర్ల మీద పడిన చెట్లను తొలగించుట కొరకు మరియు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తుల కొరకు, సబ్ స్టేషన్ మెయిన్టెనెన్స్ కొరకు మద్దూరు పాడు, చెన్నాయి పాలెం, తుమ్మలపెంట, అన్నగారి పాలెం, ముసునూరు, ఇందిరమ్మ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేయబడునని తెలియజేశారు కావున ప్రజల అవసరాలను బట్టి ముందుగానే నీళ్లను, మిగతా కార్యక్రమాలు సమకూర్చుకోవాల్సిందిగా తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా కోరడమైనది.

## గీతాంజలి కళాశాల బస్ డ్రైవర్ నిజాయితీ

**– రూ. 3 లక్షలు విలువ చేసే చైన్ అందజేత**



**కోవూరు, సెప్టెంబరు12 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ సమాజంలో మంచి వారు కూడా ఉన్నారని ఓ బస్సు డ్రైవర్ నిరూపించాడు. కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో షేక్ మస్తాన్ అనే వ్యక్తి కళాశాల బస్సులో డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న ఎం. మానస బస్సులో రూ. 3 లక్షలు విలువ చేసే బంగారు చైన్‌ను పోగొట్టుకుంది. ఈ నేపథ్యంలో బస్సును శుభ్రం చేసే సమయ ంలో బంగారు చైన్ ఉండడంతో శుక్రవారం కళాశాల ప్రాంగణంలో కళాశాల యాజమాన్యం సమక్షంలో మానసకు మూడు సవర్ల బంగారు చైన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా బస్ డ్రైవర్ మస్తాన్ నిజాయితీని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి మెచ్చుకుని ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రావణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ



**కావలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** కావలి మున్సిపాలిటీ పరిధిలోని వైకుంటపురం ఎంపీఎస్ పాఠశాల నందు మధ్యాహ్న భోజనాన్ని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య పరిశీలించడం జరిగింది. భోజనాన్ని పరిశీలించగా భోజనం బాగుందని తెలియజేశారు కూరలు కొంచెం బాగా చేయాలని విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం విషయంలో జాగ్రత్తగా ఉండాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా పౌష్టికాహారాన్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు

## గౌరవరం గ్రామంలో నేత్రదానం



**కావలి, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** కావలి మండలం గౌరవరం గ్రామం కు చెందిన ముమ్మ డిసింగు మల్లేశ్వరమ్మ (72 ) శుక్రవారం వారి స్వగృహం నందు మృతి చెందడం జరిగింది. ఆ గ్రామంలోని సామాజిక కార్యకర్త దిరశల శివశంకర్ రెడ్డి మల్లేశ్వరమ్మ కుటుంబసభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి కావలి రెడ్ క్రాస్ కు సమాచారం ఇవ్వడం జరిగింది. జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యుడు కలికి శ్రీహరి రెడ్డి నేత్రదానానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. మృతురాలు కుమార్తె సన్నమూరి విజయలక్ష్మి అంగీకారంతో మల్లేశ్వరమ్మ కార్నియా లను నెల్లూరు ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు. కుటుంబసభ్యులకు నేత్రదాన ప్రశంసాపత్రాన్ని అందచేసారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 148వ నేత్రదానమని చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపారు. కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి మాట్లాడారు కండ్లను కాటికి పంపకుండా, కబోధులకు ఇవ్వాలని, ఒకరి నేత్రదానం వలన ఇద్దరు కార్నియా అంధులకు చూపు వస్తుందని ఆమె వివరించారు. నేత్రదాత మల్లేశ్వరమ్మ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## నేడు మరమ్మత్తులు కారణంగా విద్యుత్ కోత

**బిట్రగుంట సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** బోగోలు మండలం లోని అన్ని విద్యుత్ సబ్స్టేషన్ ల పరిధిల్లో మెయిన్టేనెన్స్ కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయము ఉంటుందని కావున వినియోగదారులు సహకరించాలని ట్రాన్సకో ఏఈ జడరాయ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## గాయత్రి నగర్ లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వద్ద ఉద్రిక్తత



**కావలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** కావలి, గాయత్రి నగర్ లోని వేపకాయల మిల్లు వద్ద విద్యుత్ అధికారులు ఏర్పాటు చేస్తున్న నూతన ట్రాన్స్ఫార్మర్ విషయంలో శుక్రవారం వివాదం చోటు చేసుకుంది ఆ ప్రాంతంలో లో వోల్టేజ్ ఉండడంతో విద్యుత్ అధికారులు నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది స్థానికంగా ఉన్న లో ఓల్టేజీని పరిష్కరించాలంటూ కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి కి స్థానిక ప్రజలు ఫిర్యాదు చేయడం జరిగింది ఆయన ఆదేశాలు మేరకు విద్యుత్ శాఖ అధికారులు నూతన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటుకు గుంతలు తీయించడం జరిగింది ఈ విషయమై కొంతమంది అభ్యంతరాలు తెలపడంతో కొంత ఉద్రిక్తతకు దారి తీసింది స్థానిక విద్యుత్ ఏఈ నాగార్జున సంఘటన స్థలానికి చేరుకుని నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ఫార్మర్ ని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని తెలియజేశారు. లో వోల్టేజ్ సమస్యను పరిష్కారి ంచేందుకు నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు .

## రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం



**వింజమూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** వింజమూరులోని తహసీల్దార్ కార్యాల యంలో శుక్రవారం కావలి ఆర్డీఓ వంశీకృష్ణ రెవెన్యూ సిబ్బంది విలేజ్ సర్వేయర్లతో రీ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన భూ రీసర్వే చేపట్టాల్సిన సర్వేపై నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వంశీకృష్ణ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా రావడం జరిగిందని, రెవెన్యూ పరిధిలోని వివిధ రెవెన్యూ పరమైన అంశాలపై సమావేశంలో చర్చించామన్నారు. ముఖ్యంగా రీ సర్వే ఎలాంటి లోపాలు దొర్లకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్కే హమీద్, డిప్యూటీ తహసీల్దార్ ఓబయ్య, వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

## బుచ్చి లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**బుచ్చి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సర ఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడిఇ సతీష్, టౌన్ ఏఇ మనో హర్ తెలియజేశారు. మం డలంలోని పంచేడు, సాల్మాన్‌పురం, చెల్లాయ పాళెం, వడ్డిపాలెం, ఇస్కపాళెం, పంచాయితీలలో విద్యుత్ లైన్లు మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడతుందని చెప్పారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌లో ఉదయం 8 గంటల నుండి మధ్యహ్నం 2 గంట లరకు విద్యు త్‌కి అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. 11 కెవి టౌన్ ఫీడర్ పరిధిలోని చెన్నూరురోడ్డు, సిండికేటు బ్యాంకురోడ్డు, ముంబాయిరోడ్డు, బుచ్చి టౌన్ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## నెల్లూరులో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ, జీఎస్టీని రెండు స్లాబులకు తగ్గించిన నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టనున్నాయి. ఈనెల 22 నుంచి నూతన జీఎస్టీ విధానం అమలులోకి రానుంది. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని నెల్లూరులోని మూలాపేట పోస్ట్ ఆఫీసు సెంటర్లో, స్థానిక బీజేపీ నేతలు, కార్యకర్తలు, ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నిత్యవసర వస్తువులతో పాటు విలాసవంతమైన వస్తువులు మినహా మిగిలిన అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గనున్న నేపథ్యంలో, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోడీకి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కందికట్ల రాజేశ్వరి, పొట్లూరి శ్రీనివాసులు, మిడతల రమేష్, పద్మావతి, చిట్టిబాబు, టి.శ్రీనివాసులు, కృష్ణ, ప్రభాకర్, ముజీబ్, కాసా శ్రీనివాసులు, పల్నాటి సూర్యనారాయణ, బుధవరపు బాలాజీ, నరాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు టీకాలు ఏర్పాటు



**కోవూరు, సెప్టెంబరు12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు కార్యదర్శి ప్రసాదరావు శుక్రవారం గ్రామంలో ఉన్న వీధి కుక్కలకు ఇంజక్షన్‌లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు ఈ టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కుక్కలు పెంచే యాజమానులు కూడా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## మితిమీరిన యూరియా వాడడం రైతులకు అనర్థం



**కోవూరు, సెప్టెంబరు12 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు యూరియా వాడకంలో తప్పనిసరిగా పలు మెళుకువలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి టి. రజని అన్నారు. కోవూరు మండలం పోతి రెడ్డిపాలెం గ్రామ సచివాలయంలో శుక్రవారం యూరియా వాడకంపై రైతుల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూమి యొక్క సారాన్ని పెంచుకునేందుకు పచ్చిరొట్ట ఎరువులపై కూడా దృష్టి పెట్టాలన్నారు. యూరియాను రైతులు సిఫార్సు చేసిన మోతాదులో కాకుండా తమ ఇష్టానుసారంగా వాడడం వలన సాగుఖర్చులు పెరగడమే కాకుండా తెగుళ్లు సోకి వాతావరణం కలుషితం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని భూసారం పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నారాయణ, రైతులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు కుర్చీల వితరణ



**వింజమూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** వింజమూరు మండల కేంద్రంలో ఏపీఎస్‌ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు, బస్సు వచ్చేంత వరకు వేచి ఉండే విధంగా అందుకు తగినట్లుగా కుర్చీలు అవసరమని భావించి ఏపీఎస్‌ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు వింజమూరుకు చెందిన ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో కి.శే యల్లాల చిన్న వెంకటరెడ్డి- పుల్లమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దాదాపు 25 వేల రూపాయలు విలువైన 9 సీటర్ కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్‌ఆర్టీసీ ఉదయగిరి డిపో ఇన్‌ఛార్జీ మేనేజర్ శివ కేశవ యాదవ్ మాట్లాడుతూ వింజమూరులోని ఆర్టీసీ బస్టాండ్‌కు ప్రయాణికుల ఆదరణ ఎక్కువగా ఉంది అని రీజనల్ చైర్మన్ సూచనలు, సలహాలు మేరకు ఈ మధ్యనే ఫ్యాన్లు కూడా బిగించడం జరిగిందని అదేవిధంగా గతంలో ఆర్టీసీ బస్టాండ్‌కు రహదారితో కలిపి దాదాపు రెండు ఎకరాల స్థలాన్ని విరాళంగా అందజేసిన యల్లాల కుటుంబీకులే నేడు ప్రయాణికుల సౌకర్యార్థం కుర్చీలను వితరణ చేయటం అభినందించదగ్గ విషయం అని ఆర్టీసీ తరుపున వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ధరణి సేవా సమితి ప్రతినిధి యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఆగష్టు 14, వింజమూరు ఏపీఎస్‌ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ప్రయాణికుల సౌకర్యార్థం విలువైన సూచనలు, సలహాలు అందజేశారని, ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించడంలో భాగంగా నేడు తమ ధరణి సేవా సమితి తిరుపున తమ తల్లిదండ్రులు యల్లాల చిన్న వెంకటరెడ్డి, పుల్లమ్మ జ్ఞాపకార్థం ఈ కుర్చీలను వితరణ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ సుభాషణం, ఉదయగిరి ఎటీసీ నాగభూషణం, యల్లాల రమణారెడ్డి, తిప్పిరెడ్డి రమేష్, రేవునూరు చిన్నబయ్య, బయపరెడ్డి శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలోని నర్సరీని తొలగించాలి- జడ్పీటీసీ



**వింజమూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ ఎస్టీ కాలనీ సమీపంలో సర్వే నంబరు 87లో చెరువు పోరంబోకు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నర్సరీని ఏర్పాటు చేశారని దానిని వెంటనే తొలగించాలని జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డిలు ఆర్డీఓ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం కావలి ఆర్డీఓ వంశీకృష్ణ వింజమూరుకు విచ్చేసిన సందర్భంగా వారు మండలంలో విలువైన ప్రభుత్వ భూములన్నీ కబ్జా కోరల్లో చిక్కుకొని ఉన్నాయని, వాటిని వెంటనే గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. నేషనల్ హైవే 167 బీజీ ఏర్పాటు తర్వాత రోడ్డుకు ఇరువైపులా ఉండే భూములకు అత్యంత విలువ పెరిగిందని, రానున్న రోజుల్లో భూమి విలువ మరింత పెరిగే అవకాశం ఉండడంతో కొందరు నాయకులు ఎస్టీలను ముందు పెట్టి ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తున్నారని వారన్నారు. అంతే కాకుండా ఆ ప్రాంతంలోని ఎస్టీలకు గతంలో వారి నివాసాల సమీపంలో వ్యవసాయ భూమిని ప్రభుత్వం మంజూరు చేసిందని, కానీ ప్రస్తుతం వింజమూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా అప్పటి అధికారులు వారికి ఇచ్చిన భూములను స్వాధీనపరుచుకుని వారికి మండలంలోని రాగిపాడు పంచాయతీ పరిధిలో భూములు ఇచ్చారని మరలా తిరిగి ఈ భూములు కూడా మావే అంటూ కొంత మంది నాయకుల ప్రోద్బలంతో ఇటీవల కాలంలో దీర్ఘకాలిక పంటలైన మామిడి జామ జామాయిల్ వేశారని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి వారు 94 ఎకరాల 37 సెంట్లు అప్పగించారని కేవలం కొంత మంది నాయకులు ఎస్టీ కాలనీ వారిని అడ్డుపెట్టుకొని ఆ భూములను కాజేయాలని ఉద్దేశంతో ఉన్నారని వారు తెలిపారు. దీనికి స్పందించిన ఆర్డీఓ ఎట్టి పరిస్థితుల్లో అర్బన్ డెవలప్‌మెంట్ వారికి మండలంలో కేటాయించిన భూములను రెవెన్యూ వ్యవస్థ అప్పగిస్తుందని ఆయన తెలిపారు. అలాగే నర్సరీ ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆర్డీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హమీద్, డిప్యూటీ తహసీల్దార్ ఓబయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అరుంధతి వాడలో మినీ పార్కు ఏర్పాటుకు శ్రీకారం



**– లింగాయిపాళెం అరుంధతివాడ దొరువు సమస్యకు పరిష్కారం చూపిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి – టిడిపి ఐటి విభాగ నాయకులు తిరుమల రెడ్డి సతీష్ నాయుడు**

**ముత్తుకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలోని లింగాయిపాళెం దొరువు సమస్యకు పరిష్కారంను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చూపారని ఐటి విభాగ నాయకులు తిరుమశెట్టి సతీష్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దొరువు విషయం పై మండలాద్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే దొరువు పూడ్చివేతకు పూర్తి సహకారం అందించారని ఆయన అన్నారు. త్వరలో మినీ పార్క్ ఏర్పాటు చేసి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు కృషి చేస్తామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు. సుమారు 40 సంవత్సరాల నుండి దొరవు వల్ల అరంధతి వాడ ప్రజలు అనేక ఇబ్బందులకు గురై అనేక మందికి ఈ సమస్యను తెలియజేసినా ఫలితం లేకపోయిందన్నారు. అందువల్ల ఎవరికి కష్టం వచ్చినా సకాలంలో స్పందించే ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా అరుంధవాడ ప్రజలు విజ్ఞప్తి మేరకు దొరువును పూడ్చి వేయించి చదును చేయించి శాశ్వత పరిష్కారం చూపారన్నారు. త్వరలో దొరువు ప్రాంతంలో మట్టి తోలి చదును చేసి దుర్గంధంగా మారిన దొరవు ప్రాంతంలో సిమెంట్ సోపానాలు ఏర్పాటు చేసి పూల మొక్కలు నాటి మిని పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు సేదతీరడానికి అనువుగా తయారు అవుతుందన్నారు. దీంతో తమకు సుధీర్ఘ కాలంగా వున్నా దొరవు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డికి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు అరుందతి వాడ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నన్నం దీనయ్య, మైనారిటీ నాయకులు షేక్ అల్లి ముత్తు, భాస్కర్ రెడ్డి, పల్లాల గాంధీ, పల్లాల బాబు, తెలుగుదేశం పాల్గొన్నారు.

